

సోమశిలలో 8.03 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 8.03 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 210 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.73,900
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,619
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,818
నవర (8 గ్రాములు)	రూ.54,544



ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందారు. సంగం మండలంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. 8లో

న్యూస్‌రీల్

ఎండల తీవ్రతతో అప్రమత్తంగా ఉండాలి



రికార్డులను పరిశీలిస్తున్న పెంచలయ్య

మనుబోలు: ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య కోరారు. మనుబోలులోని పీహెచ్‌సీని సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఓఆర్‌ఎస్, గ్లూకోజ్ ద్రావణాలను తరచూ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రులను కేంద్ర బృందం త్వరలో తనిఖీ చేయనుందని, ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 104, ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవల్లో భాగంగా ఏయే గ్రామాలకెళ్లారనే వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కోరారు. వైద్యాధికారులు మొహిసీనా సుల్తానా, గేయ పూజిత, సీహెచ్‌ఓ రాజయ్య, స్టాఫ్ నర్సులు సుజాత, ఆదిలక్ష్మి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

- కూలిన చెట్లు.. ఎగిరిపోయిన రేకులు



ఉదయగిరిలో జోరుగా కురుస్తున్న వర్షం

వరికుంటపాడు / ఉదయగిరి: నియోజకవర్గంలోని ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో గల పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం సోమవారం కురిసింది. భానుడి ప్రతాపం, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. ఈదురుగాలులకు మండలంలోని కొత్తపల్లిలో ఓ చెట్టు కొమ్మలు నేలకొరిగాయి. ఇంటి పైకప్పు రేకులు గాలులకు ఎగిరిపోయాయి. ఉదయగిరి మండలంలోని దేకూరుపల్లిలో వెంకట్రామయ్యకు చెందిన పశువుల కొట్టం రేకులు ఎగిరిపోయాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



వడగళ్లు

గంజాయి రవాణా కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు

నెల్లూరు(లీగల్): గంజాయి రవాణా చేస్తున్నారని నమోదైన కేసులో ఒడిశాకు చెందిన జయదాస్‌దీప్ అనే వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.పది వేల జరిమానాను విధిస్తూ నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కపర్ది సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. గతేడాది జూలై 12న గూడూరు సమీపంలో బ్యాగ్‌తో అనుమానాస్పదంగా తిరుగుతున్న జయదాస్‌దీప్‌ను పోలీసులు తనిఖీ చేసి రెండు కిలోల గంజాయిని రవాణా చేస్తున్నారని గుర్తించారు. గూడూరు దివిపాళెం వీఆర్వో ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైమేరకు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాట్ల రమణారెడ్డి కేసు వాదించారు.

ఓట్ల దోపిడీకి స్కెచ్



గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనంలో చతికిలపడిన టీడీపీ.. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో ఏదైనా చేసేందుకు వెనుకాడటంలేదు. ప్రజాక్షేత్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న అశేష ఆదరణతో ఏమి చేయాలో పాలుపోక వినూత్న పోకడలను సైకిల్ పార్టీ తెరపైకి తెస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు పాతరేసేలా డబ్బులను విచ్చలవిడిగా పారిస్తోంది. ఓటుకు ఇంత మొత్తమని నిర్దేశించి.. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు శ్రీకారం చుట్టింది. పెత్తందారుల పక్షాన నిలిచే ఆ పార్టీ తరఫున నెల్లూరు లోక్‌సభ, కోవూరు, సిటీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, నారాయణ వేల కోట్లను ఖర్చు చేస్తుంటంతో ముక్కున వేలేసుకోవడం జిల్లా ప్రజల వంతవుతోంది.

- ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్న టీడీపీ
- ఓటమి భయంతో ప్రలోభాలు మరూ..
- హోమ్ ఓటుకు రూ.రెండు వేలు ఇస్తామన్న నారాయణ గ్యాంగ్
- పోస్టల్ బ్యాలెట్లకు రూ.ఐదు వేలు
- పార్టీ ఫండ్ కోసమే రూ.900 కోట్లు సేకరించిన వైనం
- రూ.400 కోట్లు వెదజల్లుతున్న వేమిరెడ్డి దంపతులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'మా దారి అడ్డదారి.. బెటర్ డోంట్ కమ్ ఇన్ మై వే' అనే రీతిలో జిల్లాలో టీడీపీ రాజకీయాలు సాగిస్తోంది. డబ్బులను నీళ్లలా పారిస్తూ ఓట్లను కొల్లగొట్టేందుకు ఆ పార్టీ స్కెచ్ వేసింది. ఇప్పటికే నగదు ప్రలోభాలకు గురిచేసి నేతలను ఇష్టానుసారంగా ఆ పార్టీ కొనుగోలు చేసింది. అయితే వీరితో ఓట్లు రాలడంలేదనే సత్యాన్ని గ్రహించిన ఆ పార్టీ అభ్యర్థులు తాజాగా ఓట్లను నోట్లతో లాక్కునే దుష్ట సంప్రదాయానికి తెరలేపారు.

ప్రజాబలాన్ని అడ్డుకోవడమే అజెండా

గత ఎన్నికల్లో టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణ ఓటమిపాలయ్యారు. అనంతరం నెల్లూరు నుంచి మాయమై.. తాజాగా ఎన్నికల సమయంలో ప్రత్యక్షమైన ఆయకు ఓటమి భయం పట్టుకుంది. ఈ తరుణంలో నియోజకవర్గానికే రూ.200 కోట్లను కేటాయించారనే టాక్ నడుస్తోంది. రెండు వేల మందికి రెండు నెలలుగా జీతాలిచ్చి పోషిస్తున్నారు. మరోవైపు ఎన్నికల కార్యకలాపాలను తన ఉద్యోగుల ద్వారా ఆయన సాగిస్తున్నారు. వీరికి నెల జీతాల కోసమే కోట్లల్లో ఖర్చు చేస్తున్నారంటే గెలుపుపై ఆయనకెంత భయమో అర్థమవుతోంది.

ఏమయ్యా.. వేమిరెడ్డి..?

టీడీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డబ్బు మూటలను భారీగా డంప్ చేశారనే ప్రచారం గుప్పుమంది. తన సతీమణి, కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ఖర్చు కోసం రూ.400 కోట్ల వరకు డబ్బు మూటలను సిద్ధం చేశారని సమాచారం. క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉండటం.. టీడీపీ గ్రాఫ్ పడిపోతుండటంతో డబ్బు మూటలతోనైనా ఆ పార్టీ కేడర్‌లో జోష్ పెంచేందుకు నెల రోజులుగా నోట్ల కట్టలకే పనిచెప్తున్నారు.

నన్ను డబ్బు మూటగా చూస్తున్నారు భయ్యా

ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు, కావలి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక మూటలు పంపి వలస నేతల కోసం అంగళ్లు తెరిచారు. ఇలా రాజకీయ దుకాణాల కోసమే రూ.150 కోట్ల వరకు ఆయన వెచ్చించారనే ప్రచారం ఉంది. ఇదంతా ఒక ఎత్తయితే.. లోక్‌సభ పరిధిలోని టీడీపీ అభ్యర్థులు సైతం ఖర్చులకు డబ్బులు అడుగుతుండటం వేమిరెడ్డికి ఇబ్బందిగా మారింది. వీరు తనను డబ్బు మూటగా చూస్తున్నారంటూ తన ఆంతరంగికుల వద్ద ఆయన వాపోయారని సమాచారం.

అదనపు నగదూ సిద్ధమే

తన సతీమణి పోటీ చేసే కోవూరుకు అదనంగా రూ.150 కోట్లను వేమిరెడ్డి కేటాయించారనే ప్రచారం ఉంది. ఓటును రూ.ఐదు వేలకు కొల్లగొట్టేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లకు సైతం ప్యాకేజీలను ప్రకటించారని సమాచారం. పొదుపు గ్రూపుల వీఓఏలకు నగదును నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్లో పంపిణీ చేశారనే ఆరోపణలు గుప్పుమన్నాయి.

ఏకమైన కోటీశ్వరులు



అపర కుబేరులు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో నోట్ల కట్టలు రాజ్యమేలుతున్నాయి. ఈ ఇద్దరి పుణ్యమానని అత్యంత ఖరీదైన ఎన్నికలకు నెల్లూరు వేదికగా మారిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. టీడీపీ ఫండ్ కోసం నారాయణ తన వైద్య కళాశాలలోనే వడ్డీ దుకాణాన్ని ప్రారంభించి దాదాపు రూ.900 కోట్లను సేకరించి పంపారనే ఆరోపణలున్నాయి.

మీరెందుకు డబ్బులిస్తున్నారు..?



నెల్లూరులోని విజయమహల్ గేట్ సమీపంలో ఓ వృద్ధుడు హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న నారాయణ గ్యాంగ్ సభ్యులు ఆయన ఇంటికొచ్చి ఓటు కోసం రూ.రెండు వేలిచ్చేందుకు యత్నించారు. అయితే వారిది సంపన్న కుటుంబం. ఓటును విక్రయించే ప్రసక్తే లేదని.. అసలెందుకు మీరొచ్చి ఇలా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఈ పరిణామాలతో సదరు గ్యాంగ్ పలాయనం చిత్తగించింది.

ఔరా..!



నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రాంతాలను బట్టి ఓటుకు ఇంత మొత్తాన్ని పంపిణీ చేయాలనే అంశంపై నారాయణ తన టీమ్‌కు శిక్షణ ఇప్పించారని సమాచారం. స్లమ్ అయితే రూ.ఐదు వేలు, ఇతర ప్రాంతాల్లో రూ.రెండు వేల చొప్పున పంపిణీ చేయించాలనే స్కెచ్ వేసి.. ఆ మేరకు నోట్ల కట్టలను సిద్ధం చేశారనే ప్రచారం జరుగుతోంది.

ఓటు హక్కును వినియోగించుకోండి



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

నెల్లూరు(దర్గామిట్ట): ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటును బుధవారంలోపు వినియోగించుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ కోరారు. నగరంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సోమవారం ఆయన పరిశీలించారు. వీఆర్, డీకేడబ్ల్యూ కళాశాలల్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వెంకటాచలం: సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి వెంకటాచలంలోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. ఆర్వో చిన్న ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా..

వీఆర్ లా కళాశాలలో బారులుదీరిన ఉద్యోగులు



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం రెండో రోజూ కొనసాగింది. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలకు ఉద్యోగులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా సెంటర్లలో సందడి నెలకొంది. – సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు





డీకేడబ్ల్యూ కళాశాలలో ఓటేసిన అనంతరం ఇలా..

పోస్టల్ బ్యాలెట్లనూ వదలని తమ్ముళ్లు

ఉదయగిరి: పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొల్లగొట్టేందుకు టీడీపీ ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎత్తుగడ వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఈ అవకాశాన్ని కల్పించనుండటంతో, వీరికి రూ.2500 చొప్పున ఆశచూపి ఓట్లను లాక్కునేందుకు ఆయన విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రభుత్వోద్యోగులు ఓటేస్తారని తొలి రోజు భావించారు. అయితే వాస్తవ పరిస్థితులను తెలుసుకొని, తన అనుచరులను రంగంలోకి దింపి కొందరికి పెద్ద మొత్తంలో నగదు ఆశ చూపుతున్నారు. మరోవైపు మొదటి రోజు తక్కువ ఇచ్చి.. మరుసటి రోజు పెద్ద మొత్తం ఇవ్వడంతో టీడీపీ నేతలను పలువురు నిలదీస్తున్నారని సమాచారం. ఎన్నికలకు తొలి అంకంగా భావించే పోస్టల్ బ్యాలెట్లతోనే తమ రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత వచ్చిందంటూ తమ్ముళ్లు గుసగుసలాడుకోవడం గమనార్హం.

ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తాం

- పోస్టల్ బ్యాలెట్‌లో ఓటర్లను ప్రభావితం చేస్తున్న టీడీపీ నేతలు
- అనుమతుల్లేకుండా బూత్‌లోకి వెళ్లడమేమిటి..?
- మండిపడిన వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ల దాఖలు కోసం నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు. టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి నారాయణ తరఫున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా ఉన్న విజయభాస్కర్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారనే సమాచారంతో ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఎలాంటి అనుమతుల్లేకుండా బూత్‌లోకి చొచ్చుకెళ్లడం.. ఓటర్లను ప్రభావితం చేయడంపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గతంకన్నా ఎక్కువ ఓట్లు

పోస్టల్ బ్యాలెట్ అయినా.. సాధారణ బ్యాలెటైనా తమ పార్టీకి గతంకన్నా ఎక్కువగా ఓట్లు వస్తాయని చెప్పారు. నెల్లూరు లోక్‌సభ పరిధిలో రాజన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి నిరుపేదలు.. ప్రజలకు చేరువ చేస్తామని, అనాథ వృద్ధుల కోసం ఆశ్రమాల ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకుడ్ని ఎన్నుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ గడువును పొడిగించడం శుభపరిణామమని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే మా మద్దతు

- ప్రకటించిన మన ఎమ్మార్పీఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్



కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

నెల్లూరు(వేదాయపాళెం): వైఎస్సార్‌సీపీకి మన ఎమ్మార్పీఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. వారు ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రూపొందించిన కరపత్రాలను నెల్లూరు రామలింగాపురంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలకు ఎంతో మేలు చేశారన్నారు. పేద పిల్లల కోసం ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారన్నారు. ట్యాబ్‌లు అందించారన్నారు. బడుల రూపురేఖలు మార్చినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల మాదిగలకు, ఉపకులాలకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. వారంతా సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. ప్రతి మాదిగ వాడకు వెళ్లి పథకాల వల్ల జరిగిన మేలు గురించి కరపత్రం ద్వారా వివరిస్తామన్నారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారన్నారు. పేదలకు మరోసారి సంక్షేమ ఫలాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, జిల్లా అధ్యక్షుడు కాకులూరు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు ముట్లూరు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, దివ్యతేజ, రాజ, విక్టర్, తాళ్లపాక ఏడుకొండలు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు పోలేపల్లి రమణారావు, ఆదూరు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా చెబుతున్నా.. సర్వేపల్లిని అభివృద్ధి చేశా

- ఎన్నికల్లో గెలిపించండి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కోడూరులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: 'సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా. ఈ విషయాన్ని ధైర్యంగా ప్రజలకు చెప్పి ఓట్లు అడుతున్నా' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ కోడూరులో సోమవారం మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజల కోసం సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను ప్రారంభించి సంక్షేమ పథకాలు అందించారన్నారు. 2014 ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఒక్క దానిని కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి వర్గానికి జగన్ అండగా నిలిచారన్నారు. ముఖ్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్లను రూ.3 వేలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం చేశారన్నారు. సీఎంకు అందరూ అండగా నిలవాలన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాలు సీఎంగా చేశాడని ఎప్పుడూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ఇప్పుడు ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెబుతున్నాడని, ఆయన మాటల్ని నమ్మొద్దన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి గుణపాఠం చెప్పాలన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన జగన్‌ను రెండోసారి సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పాల శంకరయ్య గౌడ్, నాయకులు కావల్‌రెడ్డి రవీంద్రరెడ్డి, కావల్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, కావల్‌రెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావల్‌రెడ్డి నరేంద్రరెడ్డి, కోడూరు దిలీప్‌రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మారంరెడ్డి బుజ్జిరెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దళితులపై దాడి.. టీడీపీ నేతలపై కేసు

కందుకూరు: లింగసముద్రం మండలం పెదపవని గ్రామ దళితులపై దాడి చేసిన నలుగురు తెలుగుదేశం నాయకులపై కేసు నమోదు చేసినట్లు లింగసముద్రం ఎస్సై ఎం.బాజీబాబు తెలిపారు. సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి పెదపవని గ్రామంలో టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఇళ్ల వద్ద టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఇదేమని అడిగిన పాపానికి ఆ పార్టీ వారిపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు దాడి చేశారు. కె.కోటేశ్వరరావు, చరణ్ అనే ఇద్దరికి తీవ్ర గాయాలయ్యారు. కందుకూరులోని ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీ నాయకులు రామిశెట్టి మాలకొండయ్య, గొర్రెపాటి సాంబయ్య, తాటిపర్తి దిలీప్, కృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అదే సందర్భంలో టీడీపీ నాయకులిచ్చిన ఫిర్యాదు మేరకు వైఎస్సార్‌సీపీకి చెందిన కొంత మందిపై కేసు నమోదు చేశారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి బలవన్మరణం

నెల్లూరు సిటీ: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. రూరల్ మండలంలోని గుండ్లపాళెం గ్రామంలో ఎస్.బాబు (53) నివాసం ఉంటున్నాడు. అతని కుమారుడు సురేష్, కోడలికి మధ్య విభేదాలున్నాయి. దీంతో ఇటీవల కోడలు తన తల్లి ఇంటికి వెళ్లిపోయింది. బాబు వెళ్లి కాపురానికి రావాలని కోరగా ఆమె నిరాకరించింది. అప్పటి నుంచి అతను పూటుగా మద్యం తాగుతూనే ఉన్నాడు. ఆదివారం మత్తులో గడ్డి మందు తాగాడు. స్థానికులు గమనించి కుటుంబసభ్యులకు తెలియజేశారు. అప్పటికే మృతిచెందాడు. సోమవారం సురేష్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి మరణంతో కుంగిపోయి..

- తనయుడి ఆత్మహత్య

నెల్లూరు(క్రైమ్): తల్లి మరణంతో కుంగిపోయిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరులో సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని కామాటివీధికి చెందిన మోహన్ మురళి, దాక్షాయణి దంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తెకు వివాహమై వేరుగా ఉంటోంది. కుమారుడు సర్వజ్ఞ (26) బీటెక్ పూర్తి చేసి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఏ1 ల్యాప్‌టాప్ సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. దాక్షాయణి ఏడాది క్రితం మృతిచెందింది. తల్లి మృతితో సర్వజ్ఞ మానసికంగా కుంగిపోయారు. తండ్రి అతడిని ఓదారుస్తున్నా ఫలితం లేకుండా పోయింది. సోమవారం మోహన్ మురళి కుమారుడికి నగదు ఇచ్చి టిఫిన్ చేయమని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. సర్వజ్ఞ చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన బంధువులు ఇంటి వెనుక వైపు తలుపు పగులగొట్టి అతడిని కిందకు దించి వెంటనే చికిత్స ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సర్వజ్ఞ మృతిచెందాడని నిర్ధారించారు. బాధిత తండ్రి సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్‌స్పెక్టర్ ఎ.సుబ్బరాజు హాస్పిటల్‌కు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవపరీక్ష నిమిత్తం జీజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 155
లేయర్ (లైవ్)	: 93
బ్రాయిలర్ చికెన్	: 270
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 300
లేయర్ చికెన్	: 158



నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి	: రూ.100
సన్నవి	: రూ.60
పండ్లు	: రూ.40



చంద్రబాబు హామీలను నమ్మొద్దు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



పంచేడు గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: 'ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు ఇష్టానుసారంగా హామీలను ఇస్తున్నాడు. వాటిని ప్రజలు నమ్మొద్దు' అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామ పంచాయతీల పరిధిలో సోమవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలపాటు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏనాడూ మంచి చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన దాఖలాల్లేవన్నారు. గ్రామాల్లో ఎప్పుడు కనిపించని టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం ఓట్ల కోసం ఏకమై ప్రజలను మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ అనేక పథకాలతో పేదలకు అండగా నిలిచిందన్నారు. పంచేడులో రూ.11.54 కోట్లు, మినగల్లులో రూ.23.90 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇంకా అనేక అభివృద్ధి పనులను పారదర్శకంగా చేశామని తెలిపారు. కొందరు నాయకులు వైఎస్సార్‌సీపీకి ద్రోహం చేసి టీడీపీలో చేరారన్నారు. అటువంటి నాయకులను భవిష్యత్‌లో పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదన్నారు. టీడీపీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి డబ్బులు పంచితే గెలుస్తామనే భ్రమల్లో ఉన్నారన్నారు. అటువంటి వారికి ఓటర్లు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మండల కన్వీనర్ సీహెచ్ సతీష్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, మధు, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దురాయి'ని అడ్డం పెట్టుకుని..

- వేమిరెడ్డి దంపతుల అడ్డదారులు
- నోట్లతో ప్రజాప్రతినిధులకు ఎర

కోవూరు/విడవలూరు: ఓటమి భయం వెంటాడుతుండడంతో టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అడ్డదారులు వెతుక్కుంటున్నారు. గంపగుత్తగా ఓట్లు కొనుగోలు చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నోట్ల కట్టలు ఎరవేస్తున్నారు. మత్స్యకార గ్రామాల్లో దురాయి దురాచారాన్ని అడ్డం పెట్టుకుని విడవలూరు మండలంలోని కొత్తూరులో 700 ఓట్లను రూ.75 లక్షలు, లక్ష్మీపురంలో 1,100 ఓట్లను రూ.90 లక్షలకు కొనుగోలు చేశారు. ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు రూ.15 లక్షలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు రూ.25 లక్షల చొప్పున ప్యాకేజీలు ఫిక్స్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఒక్కొక్కరిని రహస్యంగా తమ శిబిరాలకు పిలిపించుకుని మంతనాలు చేస్తున్నారు.

మహిళపై దాడి కేసులో నిందితుడికి శిక్ష

ముత్తుకూరు: తాళ్లపూడి గ్రామంలో మహిళపై దాడి, ఆమె గౌరవానికి భంగం కలిగించిన కేసులో ఓ వ్యక్తికి నెల్లూరు రైల్వే కోర్టు జడ్జి వినోద్ సోమవారం శిక్ష విధించారు. వివరాలిలా ఉన్నాయి. 2019 ఏప్రిల్ 25వ తేదీన ఓ మహిళ కల్లు అమ్ముతుండగా అల్లంపాటి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి నగదు ఇవ్వకుండా కల్లు పోయమన్నాడు. ఆమె నిరాకరించడంతో అతను చేయి పట్టుకుని లాగి అవమానించాడు. దీంతో మహిళ ముత్తుకూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో సుబ్రహ్మణ్యంకు జడ్జి ఏడాది జైలుశిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. మహిళ తరఫున కేసును లీలాకుమారి వాదించారు.

ఆదాల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

నెల్లూరు సిటీ: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలోని మూలుమూడి గ్రామం ఎస్సీ, బీసీ కాలనీల్లో టీడీపీకి చెందిన వారు సోమవారం ఆదాల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న క్యాంపు కార్యాలయంలో వారికి ఆదాల కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, వేమిరెడ్డి అరవింద్‌కుమార్‌రెడ్డి, వేమిరెడ్డి ధీరజ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్సీ కాలనీకి చెందిన ప్రేమ్, బీసీ కాలనీకి చెందిన బండి శ్రీహరి తమ బృందంతో చేరారు. కార్యక్రమంలో నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వేమిరెడ్డి హరిశివారెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణారెడ్డి, స్వర్ణా వెంకయ్య, పాలకీర్తి రవికుమార్, జిమ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: మండలంలోని ఇస్కదామెర్ల పంచాయతీ పొట్టిపల్లి గ్రామంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. దుత్తలూరులోని క్యాంపు కార్యాలయంలో వారికి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కొండాపురం వైఎస్సార్‌సీపీ నాయకుడు, గుడవల్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ చిమ్మలి రవీంద్ర, నాయకులు పి.కమలాకర్, బి.మల్లికార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామంలో ఇంటూరి నాగేశ్వరరావుకు షాక్

- టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన గ్రామస్తులు



టీడీపీ కార్యకర్తలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు: టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు సొంత గ్రామస్తులే షాక్ ఇచ్చారు. బడేవారిపాళేనికి చెందిన పలువురు తెలుగుదేశం కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటూరి సురేష్, పొడపాటి ప్రేమ్‌చంద్, గొట్టిపాటి కొండయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, పొడపాటి విష్ణు, కొల్లూరి రమేష్, కొల్లూరి లక్ష్మి, నరసింహం తదితరులకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలానికి ఇది నిదర్శనమని, వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని బుర్రా ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీకి ఆధిక్యం వచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంటూరి హరిబాబు, నలమోతు చంద్రమౌళి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కుమారుడిని విమానం ఎక్కించి.. తిరిగొస్తూ..

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- ఉపాధ్యాయుడి మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు



ఫరూక్ అలీ (ఫైల్)



కారులో మృతదేహం

సంగం: లారీని కారు ఢీకొని ఓ ఉపాధ్యాయుడు మృతిచెందిన ఘటన సంగం నాలుగు రోడ్ల సెంటర్ సమీపంలో నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండల కేంద్రమైన ఉదయగిరి చెందిన షేక్ గాజుల ఫరూక్ అలీ (58) అనే ఉపాధ్యాయుడి కుమారుడు అయాజ్‌కు విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చింది. దీంతో తండ్రీకొడుకులు, బంధువులు చెన్నైకి కారులో వెళ్లారు. అయాజ్‌ను విమానం ఎక్కించారు. తిరుగు ప్రయాణంలో సంగం వద్దకు రాగానే ఆగి ఉన్న లారీని వారి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఫరూక్ అలీ మృతిచెందగా ఆయన సోదరుడు గాజుల నజీముద్దీన్, అతని కుమారుడు సూరజ్ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ కార్తీక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఫరూక్ అలీ మృతదేహానికి ఆత్మకూరు వైద్యశాలలో పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా ఘటనా స్థలాన్ని సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్, సంగం ఎస్సై నాగార్జునరెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేద రైతు నుంచి.. ఎమ్మెల్యే


కాసిం వెంకటరెడ్డి

హిస్టరీ

ఉదయగిరి: ఇద్దరు రాజకీయ ఉద్దండులను ఓడించి ఒక సామాన్యుడు రైతు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర దివంగత కాసిం వెంకటరెడ్డిది. ఉదయగిరి రాజకీయ ముఖ చిత్రంలో ఆనాడు ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాసిం వెంకటరెడ్డి నేటి తరానికి చాలా మందికి తెలియదు. వింజమూరుకు చెందిన కాసిం వెంకటరెడ్డిది సాధారణ పేద రైతు కుటుంబం. వింజమూరు తమలపాకు తోటలకు ప్రసిద్ధి. ఆ రోజుల్లోనే సుమారు 500 ఎకరాలకు పైగా తమలపాకు తోటలుండేవి. వెంకటరెడ్డి తమలపాకులను హైదరాబాద్, నాగపూర్, బొంబయిలకు ఎగుమతి చేసేవారు. తమలపాకు తోటల్లో రైతులతో సత్సంబంధాలు బాగా పెరిగాయి. ఈ క్రమంలో అప్పట్లో ఆయన జిల్లా బోర్డు సభ్యుడిగా ఎంపికయ్యారు. ప్రజాసేవ చేయాలనే కాంక్షతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అప్పట్లో దుత్తలూరు మండలం నందిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఉండేది. 1955లో జరిగిన ఎన్నికల్లో ముక్కోణపు పోటీలో పోటీ చేసి విజయం సాధించిన ఘనత వెంకటరెడ్డికి దక్కింది. ఆ ఎన్నికల్లో రాజకీయ ఉద్దండులైన కోవి రామయ్య చౌదరి ఒక వైపు, ధనేంకుల నరసింహం మరో వైపు పోటీ పడ్డారు. ఇద్దరు ఉద్దండులను, బలవంతులను ఢీకొట్టి సాధారణ పేద రైతు కుటుంబానికి చెందిన వెంకటరెడ్డి విజయం సాధించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో వెంకటరెడ్డి ప్రజల్లో గుర్తింపు పొందారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి పీసీసీ సభ్యుడిగా కూడా పని చేశారు. 1955 నుంచి 1962 వరకు ఏడేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ సమయంలో రైతులకు విరివిగా రుణాలిచ్చే నిమిత్తం భూమి తాకట్టు పెట్టే బ్యాంకులను స్థాపించి రైతులకు రుణాలు అందజేశారు. సుమారు పదిహేనేళ్ల పాటు ఆ బ్యాంకు అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 1962 ఎన్నికల సందర్భంగా నందిపాడు నియోజకవర్గాన్ని రద్దు చేసి ఆయా ప్రాంతాలను కలుపుతూ ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంగా మార్చారు.

‘ఓటుకు నోటు’ టీడీపీ పుట్టి ముంచేనా!

నేతల నుంచి ఉద్యోగుల వరకు ప్యాకేజీల ఆఫర్లు

- ఓటర్ల పేర్లు చెప్పి ప్యాకేజీలు తెచ్చుకుంటున్న నేతలు
- మేమెందుకు ఓట్లు వేయాలని నిలదీస్తున్న జనం
- టీడీపీ నేతలకు బుద్ధి చెప్పడానికి ‘సిద్ధం’ అంటున్న ఓటర్లు

ప్రజల్లో టీడీపీ పాలనపై నమ్మకం లేదు. ఆ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోపై అంతకంటే విశ్వసనీయత లేదు. క్షేత్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీకి స్థిరమైన ఓటు బ్యాంక్ భారీగా పెరిగింది. కోవూరు నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ మధ్య 19.41 శాతం ఓట్ల తేడా ఉంది. ఈ పరిస్థితుల్లో కోవూరు నియోజకవర్గంలో గట్టెక్కడం అసాధ్యమని భావించిన టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ‘నోటు’ రాజకీయాన్ని నమ్ముకున్నారు. అయితే టీడీపీ అనుసరిస్తున్న ‘ఓటుకు నోటు’ రాజకీయం క్షేత్ర స్థాయిలో బూమ్‌రాంగ్ అవుతోంది. ఆ పార్టీ అభ్యర్థిని పుట్టి ముంచడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కోవూరు: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కోవూరు నియోజకవర్గంలో టీడీపీకి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఒక వైపు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి నిర్వహిస్తున్న ప్రచారాల్లో అసమ్మతి వర్గాల మధ్య ఆధిపత్య పోరు ఆమెకు తలనొప్పిగా మారుతోంది. మరో వైపు టీడీపీలోని రూ.కోట్లు ఇచ్చి తెచ్చుకున్న నేతల గ్రూపుల మధ్య విభేదాలు ఆ పార్టీ ఉనికినే దెబ్బతీసే పరిస్థితి నెలకొంది. దీంతో వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు ఉద్యోగుల వరకు ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. వీరి ద్వారా ఓట్లు కొల్లగొట్టవచ్చనే ప్రయత్నం చేస్తున్నారు. మత్స్యకారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులను ఎక్కడికక్కడ ప్యాకేజీలతో కొనేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. లీడర్ల స్థాయిని బట్టి ప్యాకేజీలు నిర్ణయించి అందజేస్తున్నారు. తాజాగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పొదుపు సంఘాల్లోని ఏపీఎం, వీఓఏలతో బేరం కుదుర్చుకున్న విషయం బయటకు పొక్కింది.



విభేదిస్తున్న ఓటర్లు

నిన్నటి వరకు వైఎస్సార్‌సీపీలో ఉండి.. రాత్రికి రాత్రే టీడీపీ శిబిరంలోకి వెళ్లిపోయిన నేతలను స్థానికులు విభేదిస్తున్నారు. టీడీపీలో వెళ్లారంటేనే ప్యాకేజీలతో వెళ్లారనే ప్రచారంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రశాంతిరెడ్డి వద్ద డబ్బులు తెచ్చుకున్న లీడర్లు సైతం టీడీపీకి ఓటు వేయమనే సాహసం చేయలేకపోతున్నారు. ‘మా పేర్లు చెప్పి మీరు డబ్బులు తెచ్చుకుంటే.. మేమెందుకు మీరు చెప్పిన వాళ్లకు ఓట్లు వేయాలని’ నిలదీస్తున్నారని సమాచారం.

టీడీపీ పాలనొద్దు బాబోయ్..

క్షేత్ర స్థాయిలో టీడీపీకి వీసమెత్తు అనుకూలతలు లేవు. చంద్రబాబు గత పరిపాలనను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. ప్రధానంగా రైతులు, డ్వాక్రా మహిళల రుణాల మాఫీతో మోసం చేసిన చంద్రబాబు తీరుతో ఇప్పుడు టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్‌తో కలిపి కొత్తగా ప్రకటించిన మేనిఫెస్టోను ఎవరూ నమ్మడం లేదు. ఆయన ఎన్ని రకాల ఉచితాలు ప్రకటించినా ప్రజల్లో ఏ మాత్రం స్పందన కనిపించడం లేదు. తాజాగా పింఛన్ల పంపిణీ వ్యవహారం, ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై తప్పుడు ఆరోపణలని తేలిపోవడంతో ఆ పార్టీలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. టీడీపీ అధికారంలోకి వస్తే సచివాలయం, వలంటీర్ల వ్యవస్థలను సమూలంగా తొలగిస్తారనే ప్రచారం ప్రజల్లో విస్తృతంగా ఉంది. చంద్రబాబు కేవలం ఎన్నికల కోసమే టీడీపీ అవకాశవాద రాజకీయాలు చేస్తోందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.

అధికార పార్టీ వైపే ప్రజల మొగ్గు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పిల్లల నుంచి వృద్ధులు, మహిళల నుంచి రైతులు.. ఇలా అందరికీ సంక్షేమ పథకాలతో నూటికి 90 శాతం కుటుంబాలకు మేలు చేకూర్చారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లినిక్‌లు, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు, నాడు–నేడు స్కూళ్ల అభివృద్ధితో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఊతమిచ్చారు. రైతులు, మహిళలు, కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజల కోసం అమ్మఒడి, పింఛన్లు, సున్నావడ్డీ, చేయూత, డ్వాక్రా రుణాల మాఫీ, ఇంటి స్థలాలు, ఇళ్లు, రైతు భరోసా, ఉచిత పంటల బీమా, యంత్ర సేవ, ఇన్‌పుట్ సబ్సిడీ, ధాన్యం ధరలకు గిట్టుబాటు కల్పించడంతో పాటు వివిధ వర్గాలకు సంక్షేమ పథకాలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అందించడంతో ప్రజల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని పెంచుకున్నారు.

టీడీపీ నేతల మధ్య లోకల్ వార్

మా ఊరిలో వారి పెత్తనం ఏమిటి

సీతారామపురం: టీడీపీ నేతల మధ్య లోకల్ వార్ ఆ పార్టీకి తలనొప్పిగా పరిణమించింది. బతుకుతెరువు కోసం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్థానిక ఓటర్లను రప్పించే విషయమై తమ్ముళ్ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ ఘటనకు సీతారామపురంలోని టీడీపీ కార్యాలయం వేదికగా మారింది. సోమవారం సాయంత్రం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు హరికృష్ణవికాస్ సమక్షంలో వలస ఓటర్లను తీసుకొచ్చే విషయమై చర్చ జరిగింది. గ్రామ స్థాయి నేతలను బూత్ ఇన్‌చార్జిలను ఆశ్రయించాలని సూచించడంతో వారు భగ్గుమన్నారు. తమ గ్రామంలో వారి పెత్తనమేమిటంటూ నిలదీయడంతో కొద్ది సేపు గందరగోళం నెలకొంది. దీన్ని ఏ మాత్రం సహించబోమని తెగేసిన గ్రామ స్థాయి లీడర్లు సమావేశం నుంచి అర్ధంతరంగా బయటకెళ్లిపోయారు. ఇప్పటికే మండలంలో టీడీపీలో నెలకొన్న వర్గ విభేదాలు కాకర్లకు తలనొప్పిలా మారాయి.

9,087 పోస్టల్ బ్యాలెట్స్

నెల్లూరు (దర్గామిట్ట): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రెండో రోజు 9087 పోస్టల్ బ్యాలెట్లు అందాయి. నెల్లూరు సిటీలో మొత్తం 976 ఓటు హక్కు వినియోగించుకున్నారు. నెల్లూరు రూరల్ 1,772, కందుకూరుకు 720, కావలి 1,180, ఆత్మకూరు 987, ఉదయగిరి 966, సర్వేపల్లి 608, కోవూరు 1,091 మందితో పాటు ఇతర జిల్లాలకు చెందిన 787 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సింహపురి సొబగుల సిరి



నెల్లూరు పెన్నా బ్యారేజీ

- నెల్లూరుకే ఐకాన్‌గా పెన్నా బ్యారేజీ
- రూ.కోట్లతో నగర రోడ్ల విస్తరణ, అభివృద్ధి
- పెన్నానదిపై మరో కొత్త వంతెన
- పెన్నానదికి ఇరువైపుల రిటైనింగ్ వాల్ పనులు
- కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నే రీతిలో అర్బన్ హెల్త్ సెంటర్లు
- కొత్త టెక్నాలజీతో ఫోర్ వే ఫ్లై ఓవర్
- సర్వేపల్లి, జాఫర్‌సాహెబ్ కాలువలపై రిటైనింగ్ వాల్ నిర్మాణం
- ఆహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి

ఐదేళ్లలో అభివృద్ధి కొత్త పుంతలు

దాదాపు 225 ఏళ్ల చరిత్ర కలిగిన సింహపురి.. గడిచిన ఐదేళ్లలో నగర స్థాయి ప్రామాణికంగా సరికొత్త హంగులతో సొబగులు అద్దుకుంటుంది. జిల్లా కేంద్రంగా ఉన్న నెల్లూరులో అభివృద్ధి పేరిట గత పాలకులు రూ.కోట్ల దోపిడీకి పాల్పడ్డారు. నెల్లూరు నగర అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత ప్రభుత్వ పాలనలో పడకేసిన అభివృద్ధి పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ కొత్త జీవం పోశారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో నగరంలో అభివృద్ధి అంతంత మాత్రంగా కొనసాగగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనుల కోసం రూ.వంద కోట్లకు పైగా ఖర్చు పెడుతోంది.

నెల్లూరు (బారకాసు): పినాకిని తీరం సాక్షిగా జిల్లా కేంద్రంలో ప్రగతి పరవళ్లు తొక్కుతోంది. టీడీపీ పాలనలో ఫలానా పని చేశామని చెప్పుకునేందుకు ఒక్కటంటే.. ఒక్క నిర్మాణం కనిపించదు. నెల్లూరుకే తలమానికం అంటూ స్వర్ణాల చెరువు కట్టపై చేపట్టిన నెక్లెస్ రోడ్డు పేరుతో దోపిడీ చేసి.. ఆ పనులు అర్ధంతరంగా వదిలేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక వచ్చిన మార్పులను ప్రతి నగర పౌరుడు అంగీకరించాల్సిందే. నెల్లూరుకే ఐకాన్‌గా పెన్నాబ్యారేజీని ఈప్రభుత్వమే పూర్తి చేసింది. కేంద్ర నిధులతో నగరంలోని మినీబైపాస్‌రోడ్డు, రామలింగాపురం జంక్షన్ వద్ద రూ.41.88 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో మహానగరాలకు దీటుగా 810 మీటర్ల పొడవున ఫ్లైఓవర్ వంతెనను నిర్మాణం పూర్తి చేశారు. దీంతో సంవత్సరాలు తరబడి నెలకొన్న వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీరాయి. దశాబ్దాల కాలంగా నగరంలోని సర్వేపల్లి, జాఫర్‌సాహెబ్ కాలువలను బాగు చేద్దామని ఏ ఒక్కరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.


మినీబైపాస్‌రోడ్డులో నిర్మించిన ఫ్లైఓవర్ వంతెన

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రూ.200 కోట్లతో సర్వేపల్లి, జాఫర్‌సాహెబ్ కాలువలపై రిటైనింగ్ వాల్ నిర్మించింది. దశాబ్దాల కాలం నుంచి గుంతలమయంగా ఉన్న నగరంలోని మైపాడు ప్రధాన రహదారిని రూ.9 కోట్లతో 2.7 కి.మీ మేర నాలుగులైన్ల సీసీరోడ్డు గా నిర్మాణం పూర్తి చేశారు. దీంతో ఇటు ట్రాఫిక్‌తో పాటు రోడ్డు ప్రమాదాలకు చెక్ పడింది. పెన్నానది ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు మరో కొత్త వంతెన నిర్మాణం సాగుతోంది. పెన్నానదికి వరదలు వస్తే ముంపు ప్రాంతాలను రక్షించేందుకు ఇరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతోంది. ఇక నగరంలో విస్తరించిన ప్రాంతాల్లో కొత్తగా సిమెంట్ రోడ్లు, నగర పాలక సంస్థ ఖాళీ స్థలాల్లో పార్కులు ఆహ్లాదకరంగా, సకల సౌకర్యాలతో వార్డు సచివాలయ భవనాలు నిర్మిస్తోంది. డివైడర్‌లో పూలు, గ్రీనరి మొక్కలు, సెంట్రల్ లైటింగ్‌తో ఆహ్లాదకరంగా నగర రోడ్లు కనిపిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇదంతా గడిచిన ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ సాధించి గొప్ప ప్రగతికి ముందడుగుగా చెప్పొచ్చు.



రూ.100 కోట్లతో జంక్షన్ల అభివృద్ధి

గతంలో టీడీపీ పాలనలో సృష్టించిన అనేక కష్టాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చెక్ పెట్టింది. దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రోడ్ల అభివృద్ధికి నిధులు వెచ్చించి రూపు రేఖలు మార్చారు. అనంతరం టీడీపీ ప్రభుత్వం సహకరించకపోవడంతో నగరాభివృద్ధి కుంటుపడింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లోని 12 జంక్షన్లను సుందరంగా అభివృద్ధి చేసేందుకు రూ.100 అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. ఓ వైపు రహదారులు, భవనాలు, మరో వైపు నగర పాలక సంస్థ పనులు చేపట్టాయి. నెల్లూరు నగరాభివృద్ధికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ పొట్లూరి స్రవంతి విశేష కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. వాహనాల సంఖ్య పెరగడంతో రద్దీ పెరుగుతోంది. తరచూ ట్రాఫిక్ స్తంభించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది.


ప్రధాన రహదారుల్లో విద్యుత్ వెలుగులు

రూ.46.60 కోట్లతో 598 పనులు

గడప గడపకు మన ప్రభుత్వం కింద రూ.46.60 కోట్లతో 598 పనులు మంజూరయ్యాయి. వీటిలో రూ.18.93 కోట్లతో 288 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 182 పనులు పురోగతిలో ఉండగా మిగిలిన 128 పనులు ఇంకా జరగాల్సి ఉంది.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో సమస్యలకు చెక్

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరా, డ్రైనేజీ, చెత్త సేకరణ, వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేకంగా నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ 14వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్, సఫాయి మిత్ర ప్రైజ్ మనీ వంటి వివిధ వనరుల నుంచి రూ.8.5 కోట్లతో 10,500 చదరపు అడుగుల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

కార్పొరేషన్ జనరల్ ఫండ్స్

2023–24 సంవత్సరానికి పురపాలక సాధారణ నిధుల నుంచి రూ.19.75 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో ఇప్పటికే రూ.4.83 కోట్లతో 67 పనులు పూర్తి చేశారు. రూ.4.83 కోట్లతో 49 పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.5.69 కోట్లకు సంబంధించిన 74 పనులు ప్రారంభం కావాల్సి ఉంది. రూ.4.43 కోట్లుకు సంబంధించిన 40 పనులు టెండర్ ప్రక్రియ జరగాల్సి ఉంది. జీఎన్‌టీ రోడ్డు, మినీబైపాస్ రోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, మైపాడురోడ్డు, ముత్తుకూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో దాదాపు 23 కి.మీ మేర రూ.60 లక్షలు వెచ్చించి సెంట్రల్ లైటింగ్‌తో మువ్వెన్నెల రంగుల్లో విద్యుత్ దీపాలతో కాంతులు విరజిమ్ముతున్నాయి.

ఇండోర్ షటిల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్టు

ఆడ పిల్లల క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, నెల్లూరు నగరంలోని బీవీఎస్ పాఠశాల క్రీడామైదానంలో ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా ఇండోర్ షటిల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టులను రూ.2.09 కోట్లతో ఏర్పాటు చేశారు.

మౌలిక వసతులు

రహదారులు: నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుంతలమయంగా రహదారులను రూ.94.79 కోట్ల వ్యయంతో 100 కి.మీ మేర సీసీ, బీటీ రోడ్లుగా నిర్మించారు.

తాగునీరు: 15వ ఆర్థిక సంఘం నిధులు, నగర పాలక సంస్థ సాధారణ నిధులు రూ.8.04 కోట్లతో 70 కి.మీ మేర తాగునీటి పైపులైన్ల ఏర్పాటు ద్వారా నగరంలోని మారుమూల నివాసాలకు కూడా నీటి సరఫరా.

డ్రైన్లు : నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.59.82 కోట్ల వ్యయంతో 60 కి.మీ మేర మురుగు నీటి కాలువల నిర్మాణం చేపట్టారు.

పార్కులు: నగర పాలక సాధారణ నిధులు, ఎన్‌సీఏపీ నిధులు రూ.0.67 కోట్లతో నగరంలోని వివిధ పార్కుల అభివృద్ధి, సుందరీకరణ చేశారు. ఆదిత్యనగర్, సత్యనారాయణపురంతో పాటు ఇతర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కులు పిల్లలు, పెద్దలకు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయి.

కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు

రూ.5.5 కోట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో నగరంలోని 64 ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను అత్యాధునికంగా నిర్మాణంతో పాటు పలు టాయిలెట్లను పునః నిర్మించడంతో బహిరంగ మల మూత్ర విసర్జనకు అడ్డుకట్ట పడింది.

షాదీ మంజిల్ నిర్మాణం


నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో అధునాతనంగా తీర్చిదిద్దిన షాదీమంజిల్

నగర పాలక సంస్థ పరిధిలోని మైనారిటీలను దృష్టిలో ఉంచుకుని రూ.0.10 కోట్లతో 1078.23 చ.మీ విస్తీర్ణంలో షాదీ మంజిల్ (జీ+2) నిర్మించారు. షాదీమంజిల్‌లో పెళ్లిళ్లతో పాటు ఇతర శుభకార్యాలను జరుపుకునేందుకు ప్రజలకు అందుబాటు అద్దె రూ.10 వేలుతో బుకింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చూస్తున్నారు. ప్రజలు ఎటు వంటి చికిత్సకైనా వెంటనే సమీపంలోని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు.

➡ నగరంలో రూ.10.40 కోట్లతో 13 కొత్త వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు మంజూరు చేయగా ఇందులో 12 యూపీ హెచ్‌సీలు పూర్తి కాగా మరో ఒకటి యూపీహెచ్‌సీ చివరి దశలో ఉంది. వీటిని వైద్యశాఖకు అప్పగించారు.

➡ 2020–21కి సంబంధించిన 15వ ఆర్థిక సంఘ నిధుల్లో రూ.43.60 కోట్లతో 140 పనులు ప్రతిపాదించగా ఇందులో రూ.16.61 కోట్లు విలువైన 70 పనులు పూర్తి చేశారు. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

➡ 2021–22కి సంబంధించి రూ.10.22 కోట్లతో 28 పనులు ప్రతిపాదించగా అందులో రూ.2.92 కోట్లతో 8 పనులు పూర్తి కాగా మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి.


నగరంలో నూతనంగా ఏర్పాటైన పట్టణ ఆరోగ్య కేంద్రాలు

నాడు-నేడుతో.. బాగుబడింది

విద్యార్థులు రోజూ బడికి వెళ్లాలంటే ఆహ్లాదకరమైన వాతావరణం, అన్ని మౌలిక సౌకర్యాలుండాలి. అందుకు తగినట్లే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మనబడి నాడు–నేడు పథకం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులు కలలు కనే రోజుల నుంచి మా ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే రోజులు ప్రస్తుతం వచ్చాయి.

- నాడు–నేడు ఫేజ్ –2 కింద కొత్త ఏసీఆర్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మరమ్మతులు, పునరుద్ధరణ, 47 పాఠశాలల కోసం రూ.31 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. వీటితో పాటు 101 అదనపు తరగతి గదులు కూడా రూఫ్ స్లాబ్ పూర్తి చేయడం జరిగింది.


నగరంలో నాడు–నేడుతో సుందరంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు

సంక్షేమాభివృద్ధిలో నెల్లూరు నగరం టాప్

నెల్లూరు (సెంట్రల్): గడిచిన ఐదేళ్లలో సంక్షేమాభివృద్ధిలో నెల్లూరు టాప్‌గా నిలుస్తోంది. దాదాపు 33 పథకాల ద్వారా రూ.వేల కోట్లు డీబీటీ, నాన్ డీబీటీ కింద లక్షలాది మంది ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించింది. ప్రతి కుటుంబానికి రెండు.. నుంచి అంతకు మించిన పథకాలు అందాయి.

నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి

సంక్షేమ పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో..)
జగనన్న అమ్మఒడి	1,98,401	251
జగనన్న విద్యాదీవెన	1,38,137	13.8
జగనన్న వసతిదీవెన	1,12,124	5.20
విదేశీ విద్యాదీవెన	12	0.75
వైఎస్సార్ రైతుభరోసా	93,321	94.53
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	1,418	0.36
వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు	4,234	0.75
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1,770	8.62
వైఎస్సార్ మత్స్యకార భరోసా	1,784	47.6
వైఎస్సార్ పెన్షన్ కానుక	2,39,568	22.2
వైఎస్సార్ చేయూత	90,954	69.03
వైఎస్సార్ ఆసరా	1,96,602	72.41
వైఎస్సార్ సున్నావడ్డీ	2,52,402	28.98
వైఎస్సార్ కాపునేస్తం	11,013	12.11
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	29,514	69.12
వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా	18	0.70
వైఎస్సార్‌ఆరోగ్యశ్రీ	75,578	70.02
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	45,694	69.68
హౌసింగ్	60,699	68.69
వైఎస్సార్ బీమా	4,401	79.12
వైఎస్సార్ వాహనమిత్ర	24,242	0.72
వైఎస్సార్ నేతన్న నేస్తం	1,322	1.72
జగనన్న చేదోడు	23,251	0.64
కోవిడ్ సహాయం	3,65,801	43.01
జగనన్న తోడు	19,778	0.46
నాన్ డీబీటీ ద్వారా..		
ఇంటి స్థలాలు	70,112	98.69
జగనన్న విద్యాకానుక	73,548	1.62
విద్యార్థులకు ట్యాబ్‌లు	10,162	6.20
జగనన్న తోడు	68,874	41.82
జగనన్న గోరుముద్ద	77,632	2.15
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	1,48,312	69.08
వైఎస్సార్ కంటి వెలుగు	592	0.75
ఇంటింటికీ రేషన్	3,39,264	69.01